

3

తరలివచ్చిన భక్తజనం
ఘనంగా రామయ్య కల్యాణం

### నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

రాజకీయ పార్టీలు సహకరించాలి

నిబంధనలు కచ్చితంగా పాటించాలి..

ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

అభ్యర్థుల ఖర్చు రూ.95 లక్షలకు మించరాదు

4

TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 09

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | గురువారం 18 ఏప్రిల్ 2024 | పేజీలు 4



2

VELICHALA VISION

# వెలిచాల విజన్ 2029

ప్రజా సేవే లక్ష్యం.. పాలిటిక్స్ అంటే ప్యాషన్ అదే వెలిచాల రాజేందర్ రావు లక్ష్యం

తండ్రి జగపతిరావే ఆయనకు ఆదర్శం ఇక నుంచి కరీంనగర్‌లోనే వెలిచాల మకాం

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎవరు అనే ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. దివంగత వెలిచాల జగపతిరావు కుమారుడు వెలిచాల రాజేందర్ వైపే అధిష్టానం మొగ్గు చూపింది. ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో ఆయన అనుచరుల్లో సంబరాలు వెల్లువెత్తాయి. ఈ రోజు ఆయన అభ్యర్థిత్వంపై అఫిషియల్‌గా స్టేట్‌మెట్ రానున్నట్లు తెలుస్తోంది. కరీంనగర్ టికెట్ నుంచి 12 మంది దరఖాస్తు చేసుకోగా.. తీవ్ర పోటీ మధ్య రాజేందర్ రావు టికెట్ దక్కిం చుకున్నారు. ఇక ఆయన అనుకున్న టార్గెట్ వెలిచాల-2029 లక్ష్యంతో ప్రచారంలో పాల్గొనేందుకు నేటి నుంచి కదనరంగంలోకి దిగుతున్నారు.



## నాకంటూ విజన్

కరీంనగర్ టికెట్ కోసం ఆలోచించక ముందు నుంచే నియోజకవర్గ ప్రజల కోసం పనిచేయాలని డిసైడ్ అయ్యాను. ఈ ప్రాంతంతో మా కుటుంబానికి వీడదీయరాని అనుబంధం ఉంది. అందుకే నాకంటూ ఒక విజన్ పెట్టుకొని ముందుకు సాగుతున్నాను. అదే వెలిచాల విజన్-2029. నా విజయ్ సక్సెస్ కావడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నేనొక యాప్ సైతం తీసుకొచ్చిన. 'కోహినూర్ కరీంనగర్ సహాయక్' యాప్ పేరిట దానిని క్రియేట్ చేసినం. యాప్ ద్వారా ప్రజల సమస్యలను నా దృష్టికి తీసుకురావచ్చు. నేను పదవిలో ఉన్నా.. లేకున్నా.. వ్యక్తిగతంగా ఏడాదికి రూ.10 కోట్ల నుంచి రూ.12 కోట్ల వరకు ఖర్చు చేయాలని నిర్ణయించుకున్న.

SPECIAL INTERVIEW

# వెలిచాల విజన్ 2029

**ప్రజా సేవే లక్ష్యం.. పాలిటిక్స్ అంటే ప్యాషన్**

**అదే వెలిచాల రాజేందర్ రావు లక్ష్యం**

**తండ్రి జగపతిరావే ఆయనకు ఆదర్శం**

**ఇక నుంచి కరీంనగర్‌లోనే వెలిచాల మకాం**

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎవరు అనే ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. దివంగత వెలిచాల జగపతిరావు కుమారుడు వెలిచాల రాజేందర్ వైపే అధిష్టానం మొగ్గు చూపింది. ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో ఆయన అనుచరుల్లో సంబరాలు వెల్లువెత్తాయి. ఈ రోజు ఆయన అభ్యర్థిత్వంపై అఫిషియల్‌గా స్టేట్‌మెట్ రానున్నట్లు తెలుస్తోంది. కరీంనగర్ టికెట్ నుంచి 12 మంది దరఖాస్తు చేసుకోగా.. తీవ్ర పోటీ మధ్య రాజేందర్ రావు టికెట్ దక్కించుకున్నారు. ఇక ఆయన అనుకున్న టార్గెట్ వెలిచాల-2029 లక్ష్యంతో ప్రచారంలో పాల్గొనేందుకు నేటి నుంచి కదనరంగంలోకి దిగుతున్నారు.

## నాకంటూ విజన్

కరీంనగర్ టికెట్ కోసం ఆలోచించక ముందు నుంచే నియోజకవర్గ ప్రజల కోసం పనిచేయాలని డిసైడ్ అయ్యాను. ఈ ప్రాంతంతో మా కుటుంబానికి వీడదీయరాని అనుబంధం ఉంది. అందుకే నాకంటూ ఒక విజన్ పెట్టుకొని ముందుకు సాగుతున్నాను. అదే వెలిచాల విజన్-2029. నా విజయ్ సక్సెస్ కావడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నేనొక యాప్ సైతం తీసుకొచ్చిన. 'కోహినూర్ కరీంనగర్ సహాయక్' యాప్ పేరిట దానిని క్రియేట్ చేసినం. యాప్ ద్వారా ప్రజల సమస్యలను నా దృష్టికి తీసుకురావచ్చు. నేను పదవిలో ఉన్నా.. లేకున్నా.. వ్యక్తిగతంగా ఏడాదికి రూ.10 కోట్ల నుంచి రూ.12 కోట్ల వరకు ఖర్చు చేయాలని నిర్ణయించుకున్న.



## చివరి రక్తపు బొట్టు వరకు కరీంనగర్‌లోనే..

నేను కరీంనగర్ ఎంపీగా బరిలోకి దిగుతున్న. ఇక నుంచి నా మకాం అంతా కరీంనగర్‌లోనే. చివరి రక్తపు బొట్టు వరకు ఇక్కడే ఉంటా. ప్రజలకు సేవ చేస్తా. నియోజకవర్గాల వారీగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని నా తండ్రి కలలు కన్నారు. నా తండ్రి ఆశయం కోసం పనిచేస్తా. ఇప్పటికే మా ఫ్యామిలీ తరఫున పార్టీలతో సంబంధం లేకుండా స్కూల్, కాలేజీ టాపర్స్‌కు ల్యాప్ టాప్‌లు, లక్ష నగదు బహుమతి, అంబులెన్స్‌లు, డయాగ్నస్టిక్స్ పరికరాలు, జేసీబీ, ట్రాక్టర్లు, సివిల్ సర్వీసెస్ వారికి ఫీజులు, ఓల్డేజీ హోంలకు రూ.50 లక్షలు కేటాయించి సహాయం అందిస్తున్నాం.

## ప్రజా సేవ అంటే ఇష్టం..

నాకు ముందు నుంచి ప్రజాసేవ అంటే ఇష్టం. బహుషా అది మా నాన్న రక్తం నుంచి నాకు వచ్చిందనే అనుకుంటున్న. మా నాన్న కూడా నిత్యం ప్రజల కోసం పరితపించేవారు. నేను గతంలో టీఆర్ఎస్ పార్టీలోకి పోవుడు మా నాన్నకు ఇష్టం లేదు. కానీ.. ఉద్యమ పార్టీ అని ఆ పార్టీలోకి పోయి చాలా మోసపోయా. కేసీఆర్ టికెట్ ఇస్తానని చెప్పి వాడుకొని వదిలేశారు. లేనిపోని అభాండాలు మీద వేశారు. వాటి నుంచి కోలుకునేందుకు చాలా సమయం పట్టింది. వాటితో మానసికంగానూ చాలా కుంగిపోయాను. ప్రస్తుతం కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ జారుడు బండ మీద ఉన్నారు. ఏ క్షణమైనా కింద పడిపోవచ్చు. ఎంపీగా ఉండి బండి సంజయ్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక్క గుడి అయినా.. ఒక్క బడి అయినా తీసుకొచ్చారా..?

## పదేళ్ల తర్వాత రీ ఎంట్రీ..

నేను ముందు ప్రజారాజ్యం పార్టీలో చేరాను. ఆ సమయంలో మా నాన్న వెలిచాల జగపతిరావు కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నారు. మా తాత 1950లోనే డీసీసీ ప్రెసిడెంట్‌గా చేశారు. 1972లో జగిత్యాల నుంచి మా తండ్రి జగపతి రావు ఎమ్మెల్యే అయ్యారు. 1978 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఇండిపెండెంట్‌గా గెలిచారు. 1989లో కరీంనగర్ ఇండిపెండెంట్‌గా ఎమ్మెల్యేగా గెలిచారు. చిన్న మచ్చ కూడా లేకుండా జీవించారు. అందుకే ఆయనను టైగర్ జగపతిరావు అని పిలిచేవారు. నేను చొప్పదండి ఎమ్మెల్యేగా, కరీంనగర్ ఎంపీగా పోటీ చేశాను. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం.. రాష్ట్రంలో ప్రజారాజ్యం పార్టీ లేకుండా పోవడంతో పాలిటిక్స్‌కు దూరం అయ్యారు. మా తండ్రి గతేడాది పరమపదించారు. ఆయన ఉన్నన్ని రోజులు చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు సేవ చేశారు. దీంతో ఆయన వారసత్వాన్ని కంటిన్యూ చేయాలని అనుకున్నాను.

## ఈ ఎన్నికల్లో మాదే గెలుపు..

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఊపు కనిపించింది. దాంతో ఏకంగా మెజార్టీ స్థానాలు సాధించి రాష్ట్రంలో అధికారం చేపట్టింది. ఇప్పుడు అదే ఊపుతో కరీంనగర్‌లోనూ నేనే గెలువబోతున్నా. ఏ సర్వే చూసినా కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని స్పష్టంగా చెప్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో మా కార్యకర్తలు కూడా మంచి జోష్‌లో ఉన్నారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారం.. ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఆది శ్రీనివాస్, తదితరుల సహకారంతో పార్టీ జెండా ఎగురవేస్తాం. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ తుడుచుపెట్టుకుపోయింది. ఇక ఆ పార్టీకి మనుగడ లేదు. ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోరు ఉంది.

## తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ..

తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసింది. రాష్ట్రం కోసం కొట్లాడింది ప్రస్తుత మంత్రి, అప్పటి ఎంపీ పొన్నం ప్రభాకర్. ఆయన ఆ రోజు పార్లమెంట్‌లో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, తదితర పెద్దలకు దండం పెట్టి తెలంగాణ ఇవ్వండి అని కోరారు. పెప్పర్ స్ప్రే దాడిని సైతం ఎదుర్కొన్నారు. వాటన్నింటి నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వెంటనే పార్లమెంటులో బిల్లు పెట్టి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది. కానీ.. రాష్ట్ర ప్రజలు పదేళ్ల పాటు పార్టీని దూరం పెట్టారు. అయినా.. ఈసారి ఎన్నికల్లో అక్కున చేర్చుకున్నారు.

## ఆరు గ్యారంటీలే మా బలం..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తోంది. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు పథకాలు అందుతున్నాయి. ప్రజల్లో కూడా కాంగ్రెస్ పార్టీపై అభిమానం ఇంకా పెరుగుతోంది. ఆ పథకాలే మమ్మల్ని గెలుపుతీరాల వైపు నడిపిస్తాయి. కార్యకర్తలు కూడా ఇంటింటికీ వెళ్లి ఆరు గ్యారంటీల గురించి వివరిస్తున్నారు.

## రాముడి పేరుతో బీజేపీ రాజకీయం..

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న, ఇల్లందకుంట సీతారాముల ఆలయాలు ఉన్నాయి. ఆలయాల కోసం కేంద్రం ప్రత్యేకంగా ప్రసాద్ స్కీమ్ అమల్లోకి తెచ్చింది. ఈ స్కీమ్ కిషన్ రెడ్డి పోర్టు పోలియోలో ఉంది. కానీ.. బండి సంజయ్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎన్ని ఆలయాలకు నిధులు తెచ్చారు..? ఈ దేవుళ్లను మరిచి.. అయోధ్య రాముడి పేరు చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్నారు. సంజయ్ డైలాగులు పేలని సుతిలిబాంబులు. కనీసం ఎంపీ ల్యాడ్స్ నిధులు కూడా ఖర్చు చేయలేని అసమర్థ ఎంపీ అంటే ఈయనే. బండి సంజయ్‌కి నేను గతంలో 32 ప్రశ్నలు వేశాను. వాటిపై ఇంతవరకు సమాధానం చెప్పలేదు. అలాగే.. ప్రధాని మోడీకి 39 ప్రశ్నలపైనా వేశా. వాటికీ జవాబు చెప్పాలి.











# కమనీయం.. సీతారాముల కళ్యాణం

**ఇల్లందకుంటలో కన్నుల పండువగా కళ్యాణ మహోత్సవం**

**పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ పమేలా సత్పతి**

**వేలాదిగా తరలివచ్చిన భక్తజనం**

**తెలంగాణ క్యాపిటల్, ఇల్లందకుంట:** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంటలోని సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో బుధవారం శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకలకు వేలాది మంది భక్తజనం హాజరయ్యారు. కళ్యాణాన్ని వీక్షించి పులకించిపోయారు. కళ్యాణానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. అంతకుముందు సీతారామచంద్రస్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలను ఊరేగింపు మధ్య తీసుకొచ్చి స్వామి వారికి సమర్పించారు. వేద పండితులు అభిజిత్ లగ్న సుముహూర్తం సమయాన మంత్రోచ్చారణాల మధ్య సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. కళ్యాణాన్ని కలెక్టర్ తిలకించారు. భక్తులకు స్వామివారి తలంబ్రాలను ఆలయ సిబ్బంది అందజేశారు. రైస్ మిల్లర్ల సంఘం ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ రమేష్ బాబు, స్థానిక తహసిల్దార్ రాణి, ఆలయ ఈవో సుధాకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**నిత్య అన్నదానం మంచి కార్యక్రమం..**

ఇల్లందకుంటలో అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో భక్తులకు, పలు కార్యక్రమాలకు హాజరయ్యే వారికి నిత్య అన్నదానం చేయడం చాలా మంచిదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం స్వామివారి కళ్యాణానికి హాజరై నిత్య అన్నదాన సత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నదాన కార్యక్రమంపై నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, నిత్య అన్నదాన సత్రం గౌరవ అధ్యక్షుడు ఎలుగూరి రమేష్, అధ్యక్షుడు కాసం నగేష్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వెలిచాలను కలిసిన ఇల్లంతకుంట నాయకులు

**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ ను ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం కలిశారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంప్ కార్యాలయంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, అనంతగిరి వినయ్ కుమార్ వెలిచాల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వీరి వెంట ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతోపాటు మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరికొండ వాసికి ఎల్ఓసి అందజేత

**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండల సిరికొండ గ్రామానికి చెందిన దాసరి పరుశరాములకు వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల 50 వేల ఎల్ఓసి ఎమ్మెల్యే బుధవారం రోజున అందజేశారు. దాసరి పరుశరాములు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నాడు . వైద్య ఖర్చులకోసం గాను ఎమ్మెల్యేను సంప్రదించగా 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి దాసరి పరుశరాములకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎంపీపీ వెంకటరమణారెడ్డి ,మాజీ ఎంపీపీ గుడిసి ఐలయ్య యాదవ్, అంతగిరి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి పి. వెంకటి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతగిరి వినయ్ కుమార్, మండల కాంగ్రెస్ ఫిషరీస్ అధ్యక్షుడు జెట్టి మల్లేశం, సిరికొండ, అంతగిరి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## సాయికిరణ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి..

**తెలంగాణ క్యాపిటల్, రామడుగు :** రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన నందాల సాయికిరణ్ యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయస్థాయిలో 27వ ర్యాంకు సాధించడం హర్షనీయమని.. ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం వెలిచాలలో సాయికిరణ్ ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని, కష్టపడి చదివితే ఎంతటి ఉన్నత స్థాయికైనా ఎదగవచ్చని సాయికిరణ్ నిరూపించారని తెలిపారు. రామడుగు ఎంపీపీ జవ్వాజి హరీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, వీర్ల నర్సింగరావు, కోల రమేష్, బండపల్లి యాదగిరి, కాడే శంకర్,సుదీర్, పంజాల శ్రీనివాస్, కృష్ణ, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

GENERAL NEWS

# నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

**రాజకీయ పార్టీలు సహకరించాలి**

**నిబంధనలు కచ్చితంగా పాటించాలి..**

**ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**అభ్యర్థుల ఖర్చు రూ.95 లక్షలకు మించరాదు**

- 18 నుంచి 25వరకు నామినేషన్ల స్వీకరణ
- స్వీకరణ సమయం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు..
- 26న నామినేషన్ల పరిశీలన
- 29న నామినేషన్ల ఉపసంహరణ

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్)**



లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఏప్రిల్ 18 నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ అంశాలను కలెక్టర్ కూలంకశంగా వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఈనెల 18 నుండి 25 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి ఛాంబర్‌లో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, మధ్యాహ్నం 3 తర్వాత నామినేషన్లు స్వీకరించడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు వారితోపాటు, అనుమతించే వ్యక్తులు, వాహనాలు, తదితర అంశాలను కలెక్టర్ వివరించారు. నామినేషన్ వేయడానికి ముందే పోటీ చేసే అభ్యర్థి పేరు మీద ఏదైనా జాతీయ బ్యాంకులో ఎలక్షన్ ఎక్స్పెండిచర్ కోసం కొత్త ఖాతా తెరవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రచురించే కరపత్రాల విషయంలో ప్రజాప్రతినిధ్య చట్టంలోని 127 -ఏ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అభ్యర్థులు 95 లక్షలకు మించి ఖర్చు చేయవద్దని వెల్లడించారు.

# నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి..

**ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలి**

**నిబంధనలు కచ్చితంగా పాటించాలి**

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ఆయన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం నేపథ్యంలో చేపట్టాల్సిన జాగ్రత్తలపై అన్ని జిల్లా కలెక్టర్లతో బుధవారం రాత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన అంశాలను వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ నుంచి పరిశీలన.. ఉపసంహరణ వరకు రిటర్నింగ్ ఆఫీసర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా ప్రత్యేక దృష్టిసారించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో నిబంధనలు పాటించేలా చూడాలని సూచించారు. అభ్యర్థుల వెంట వచ్చేవారు.. వాహనాల సంఖ్యను నిబంధన మేరకు అనుమతించాలని పేర్కొన్నారు. నామినేషన్ల నుంచి పోలింగ్ జరిగే వరకు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. స్టాటస్టిక్ సర్వే లైన్స్ టీమ్ లు ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సువిధ కింద ప్రచారము సభలు సమావేశాలకు సంబంధించి అనుమతులను వెంటవెంటనే ఇవ్వాలని తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంట వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో ప్రచారానికి సంబంధించి వచ్చే పోస్టులపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ముద్రణ సమయంలో సింబల్ అలాట్మెంట్ జాగ్రత్తగా జరిగేలా చూడాలని తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు హరీష్ రావు రాక

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గురువారం బెజ్జంకిలో ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రచార పర్వంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

## వైద్యం వికటించి బాలింత మృతి

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ రూరల్:** తీగలగుట్టపల్లికి చెందిన బాలింత వైద్యం వికటించి చనిపోయింది. వర్షిణికి పురిటి నొప్పులు రావడంతో ప్రసూతి కోసం నగరంలోని శ్రీలత ఆసుపత్రిలో వారం రోజుల క్రితం అడ్మిట్ చేశారు. ఓ బాబుకు జన్మనివ్వగా.. డెలివరీ చేసిన ఆరు రోజులకు ఆపరేషన్ వికటించి మహిళ మృతి చెందిందని ఆమె బంధువులు ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. డాక్టర్ల నిర్లక్ష్యం వలననే చనిపోయిందన్నారు.



# రామాజీపేటలో ఘనంగా సీతారాముల కల్యాణం

**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట/బెజ్జంకి:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండలం రామాజీపేటలో శ్రీరాముని కళ్యాణోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల వారు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. వేద పండితుల మధ్య శ్రీరాముల వారి జన్మోత్సవ కల్యాణోత్సవ వేడుకలను వేద పండితులు ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు మంచినీటి వసతి ఆలయ వ్యవస్థాపక పురోహితులు ఏర్పాటు చేశారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రామాజీపేటలోని సీతారాముల కల్యాణోత్సవ వేడుకలలో పాల్గొని స్వామి వారిని పూజించారు. ఎంపీపీ వెంకట రమణారెడ్డి, పెద్ద లింగాపురం ఎంపీటీసీ కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతగిరి వినయ్ కుమార్, వెల్జిపురం గ్రామ మాజీ సర్పంచ్ గుండ వెంకటేశం, మాజీ ఎంపీటీసీ యాస తిరుపతి మొక్కులు చెల్లించుకున్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రం, హనుమాన్ టెంపుల్ వద్ద సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు జరిగాయి. పొత్తూరు, అనంతారం, జంగారెడ్డి పల్లె, గొల్లపల్లి, వెంకట్రావుపల్లి, సోమరంపేట, రేపాక గ్రామాలలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

**బెజ్జంకిలో..**

బెజ్జంకి మండలంలోని గుండారం, చీలాపూర్, బెజ్జంకి, తోటపల్లి, బేగంపేట గ్రామాలలో బుధవారం ఉదయం నుండి శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలు ఘనంగా జరిగాయి. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. మండల కేంద్రం బెజ్జంకిలో ఉదయం వేళ రాములోరి విగ్రహ మూర్తులతో ఘనంగా హనుమాన్ భక్త బృందం శోభాయాత్రను నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు తమ ఇలవేల్పు అయిన పెద్దమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

**ఇల్లంతకుంటలో శోభాయాత్ర**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో సీతారాముల కళ్యాణం వేడుకల అనంతరం శోభాయాత్ర సాయంత్రం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ టెంపుల్ వద్ద నుండి సీతారాముల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగిస్తూ వీధుల గుండా శోభాయాత్ర భక్తులు నిర్వహించారు.



